మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రసంగిస్తున్న మోడీ

ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్

- ఎన్నికలకు ముందే ఫలితాలను తేల్చిన ప్రజలు
- 400 ఎంపీ సీట్లు గెలవడం ఖాయం
- కాంగ్రెస్,బీఆర్ఎస్ తోడుదొంగలు
- గత పాలనలో కుంభకోణాలు, మోసాలు, సామాజిక న్యాయం దక్కలే..
- అవినీతిపరులను ఎవ్వరినీ వదలను..
- పోరాడేందుకు నాకు మరింత బలం ఇవ్వండి
- నాగర్‌కర్నూల్ విజయసంకల్ప సభలో ప్రధాని నరేంద్రమోడీ
- దొంగలు పోయి గజ దొంగలు వచ్చారు: కిషన్‌రెడ్డి

ప్రజలకు అభివాదం చేస్తున్న నరేంద్ర మోడీ, చిత్రంలో బీజేపీ అభ్యర్థులు కిషన్‌రెడ్డి, డీకే అరుణ, భరత్,సైదిరెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త: మోడీని మరొక్కసారి గెలిపించాలని, 400సీట్లు ఖాయమని ఎక్కడ చూసా నా ఇదే నినాదాలు వినిపిస్తున్నాయని, ఎన్నికలకు ముందే ప్రజలు ఫలితాలు ఇచ్చారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం లోని కొల్లాపూర్ చౌరస్తాలో శనివారం నిర్వహించిన విజయసంకల్ప సభకు మోడీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి తెలంగాణ ప్రజల ఆశలను,అభివృద్ధి కలలను నాశనం చేశా యని, దుర్మార్గ కుటుంబ పాలనతో సామాజిక న్యాయం జరగలేదని అవి నీతి, అక్రమాలు,కుంభకోణాలు చేయడంలో రెండు ఒక్కటేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 400సీట్లతో కేంద్రంలో మళ్లీ మోడీ సర్కా రు వస్తుందని చెబుతున్నారని పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతులు బీజేపీ కోరుకుంటున్నారన్నారు. ఎక్కువ మంది బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ ఆటలు సాగనివ్వనన్నారు. కాంగ్రెస్ తెలంగాణకు మోసం చేసిం దని, గరీబీ హఠావో నినాదంఇచ్చి ఎస్సీ,ఎస్టీ,ఓబీసీలను ఓటు బ్యాంకుగా చూశారు తప్పావారి అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదన్నారు. తెలంగాణ నను దక్షిణ భారత ముఖద్వారం అంటారని తెలంగాణలోనూ బీజేపీ గాలి వీస్తుం దన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు బీఆర్ఎస్‌పై ప్రజల్లో కోపాన్ని చూశానని, ఇప్పుడు బీజేపీవైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. మోడీ గ్యారంటీ అంటే పక్కా చేసి చూపిస్తాడని, మోసం చేయ దం రాదన్నారు. పేదల ఖాతాలు తెరవడం, కనీస అవసరాలైన ఇండ్లు, నీళ్లు, కరెంట్ వ్యాక్సిన్ లాంటి ఎన్నో పథకాలు అందించామని, 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకురాగలిగామన్నారు. రామ మంది ర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, ఆర్థిక వ్యవస్థలో దేశాన్ని వేగంగా ముందుకు నడిపించ డమే మోడీ గ్యారంటీ అన్నారు. మోడీ ఓటు తీసు కుంటే సీటు కోసమే, డబ్బుల కోసమో, బ్యాంక్ బ్యాలెన్స్ కోసమో కాదని 140కోట్ల జనాభాతన కుటుంబమే అన్నారు. 23ఏండ్లుగా ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఏ రోజు తన వ్యక్తిగత పని చేయలేదని, రాత్రి పగలు దేశ ప్రజల సేవకే పని చేశామ న్నారు. తెలంగాణలో కోటిన్నర ఉచిత బ్యాంక్ ఖాతాలు తెరిచామని, 20 ప్రీమియంతో ఆరోగ్య భీమా కల్పించామని, 67లక్షల మంది కి ముద్ర రుణాలు ఇప్పించామని, 89లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేశామని గుర్తుచేశారు. మాదిగల వర్గీకరణకు చర్యలు చేపట్టామని మోడీ స్పష్టం చేశారు. ఈ పథకాలతో సామాజిక న్యాయం చేయగాలిగామన్నారు. కానీ కాంగ్రెస్,బీఆర్ఎస్ హయాంలో ఎన్నడూ సామాజిక న్యాయం చేయలే దన్నారు. దళితబంధు ఇవ్వకుండా దళితుల కండ్లలో మట్టి కొట్టారని ఆరో పించారు. దళితుడిని ప్రధాని చేస్తామని చెప్పి కేసీఆర్ మోసం చేశారడని, రాజ్యాం గాన్ని మారుస్తామని అంబేద్కర్‌ను అవమానించారని చెప్పారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఓడించే ప్రయత్నం చేశారని చెప్పారు. ఇటీవల యాదాద్రి ఆలయంలో ఉప ముఖ్యమంత్రిని కింద కూర్చొబెట్టి అవమా నించారని, కాంగ్రెస్ నేతలు కుర్చిలో కూర్చొని, ఎస్సీలను కింద కూర్చొ బెడుతారని అన్నారు. కుటుంబ పార్టీల్లో అన్నద మ్ముళ్ల సంబంధం ఉంద న్నారు. కాంగ్రెస్ 2జి స్కాం, బీఆర్ఎస్ ఇరిగేషన్, భూదందాలు, ఇసుక దందాలుకు మద్దతు ఇచ్చాయని ఆరోపించారు. అక్ర మార్కులను, అవినీతి పరులను ఎవ్వరినీ వదిలిపెట్టనని, ఇక్కడి ప్రజల మద్దతు తనకు కావాల న్నారు. ఈసారి తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో డబుల్‌డిజిట్ ఇస్తారని తనకునమ్మకం ఉందన్నారు. మల్కాజ్‌గిరి, మహ బూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, నల్గొండ, అభ్యర్థులు కిషన్‌రెడ్డి, డీకే అరుణ, పోతుగంటి భరత్, సైదిరెడ్డిని గెలిపించి తనకు మరింత బలాన్ని చేకూర్చాలని కోరారు.

విజయసంకల్ప సభకు హాజరై ప్రజలు

గజదొంగలు వచ్చారు : కిషన్‌రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో గారడీ చేస్తున్నదని రైతు బంధు.రుణమాఫీ, మహిళలకు రూ.2500 ఎక్కడికి పోయాయో ప్రజలు ప్రశ్నిస్తున్నారని ప్రజలకు సమధానం చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిష న్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో బీరు బ్రాండీ వ్యాపారం చేస్తూ కేంద్రాన్ని విమ ర్శించడానికి సిగ్గుండాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ దుర్మార్గంగా వ్యవహరి స్తున్నాయ న్నారు. రాష్ట్రంలో దొంగలుపోయి గజదొంగలు వచ్చారని, కాంగ్రెస్ అక్రమా లు సాగొద్దంటూ 15పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తెలంగాణలో మోడీ సర్కార్ మరుగుదొడ్లు, ఎరువుల సబ్సిడీ, కిసాన్ సమ్మాన్‌నిధి, పేదలకు బియ్యం, జాతీయ రహదారులు, ఇండ్ల నిర్మాణం లాంటి ఎన్నో పథకాలు మోడీ హయాంలో నడుస్తున్నాయ న్నారు. 400సీట్లతో మోడిని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో ఎంపీ రాములు, ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, బీజేపీ నాయకులు పద్మ జారెడ్డి, ఆచారి, బంగారు శృతి, జక్కారఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో 12 సీట్లు గెలుస్తాం : డీకే అరుణ

తెలంగాణలోని 17పార్లమెంట్ స్థానాలకు 12 స్థానాలు పక్కా గెలుస్తామని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరి నోట నరేంద్ర మోడీ మాటే వినిపి స్తుందన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో దేశాన్ని గట్టెక్కించి ఆదు కున్న గొప్ప నాయకుడు మోడీ అన్నారు. కాంగ్రెస్ ప్రజలను మోసం అధికా రంలోకి వచ్చిందని గ్యారంటీలు ఎక్కడా అమలుకావడం లేదన్నారు. ఇప్పు డు మనం వేసే ఓటు ప్రదానికి వేసినట్లు అని చెప్పారు. కరువ జిల్లా సస్య శ్యామంల కావాలన్నా, అభివృద్ధి జరగాలన్నా ఇక్కడ బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు.

ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ : భరత్‌ప్రసాద్

ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అంటూ నాగం కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ప్రసాద్ నినదించారు. మొదటి సారి కందనూలు గడ్డపై అడుగుపెట్టిన మోడీకి ఘనస్వాగతం పలికేం దుకు పెద్ద ఎత్తు తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. నాగర్‌కర్నూల్ అభ్యర్థిగాతనను తెలిపించాలని కోరారు. నాగర్ కర్నూల్ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. మోడీ సభ చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు భయం పట్టుకుంద న్నారు. కేవలం బీజేపీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఇదే అంశాన్ని మోడీ బహిరంగ సభ ద్వారా తెలియజేశారని భరత్ పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మోడీ భరత్‌ప్రసాద్ భుజం తట్టి ఆశీర్వదించడంతో ప్రజలు ఒక్కసారిగా పెద్ద ఎత్తు హర్ష ధ్వానాలతో ఆమోదించారు. తబహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

సభ సక్సెస్ : నాగర్‌కర్నూల్ విజయసంకల్ప బహిరంగ సభ విజయవంతం అయింది. ఉమ్మడి జిల్లాలోని వివిధప్రాంతాల నుంచిపెద్ద ఎత్తున నాయ కులు, కార్యకర్తలు ,మోడీ అభిమానులు తరలివచ్చారు. సభ ఉదయం 11:45గంటలకు ప్రారంభం అయ్యింది. మోడీ హెలీక్యాప్టర్ ద్వారా సభ ప్రాంగణానికి చేరుకోవడంతో మోడీ మోడీ అంటూ పెద్ద ఎత్తున నినదిం చారు. హర్షద్వానాల నడుమ ప్రధానికి..

-మిగతా 4లో..

హరితహారంపై కలెక్టర్ సమీక్ష

- ప్రతి శాఖ లక్ష్యం ప్రకారం మొక్కలు నాటాలి: గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల ప్రతినిధి మార్చి16 ప్రభాతవార్త: వచ్చే రెండు సంవత్సరాలకు అనుగుణంగా హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని సాధించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శనివారం నాడు కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో ఆయన సంబంధిత శాఖల అధి కారులతో హరితహారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే 2025-2026 రెండు సంవత్సరాలకు గాను హరితహారంలో 17 లక్షల 50వేల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించారు. రాబోయే జూన్, జులై మాసాలలో వర్షాకాలం లోవివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఖాళీస్థలాలు, చెరువుకట్టలు, రోడ్ల వెంట రెవెన్యూ ప్లాంటేషన్ తదితర ప్రాంతాలలో మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఆయన సూచించారు. అవసరాలకు అనుగుణంగా నర్సరీలలో అవసరమైన మొక్కలను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్‌రెడ్డి,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద నాయక్, జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ అధికారి ఎం.ఏ.అక్బర్, గద్వాల మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బండపల్లి పాఠశాలలో చోరీ

పాఠశాల తలుపులు విరగొట్టిన దృశ్యం

గోపాలపేట మార్చి 16 ప్రభాతవార్త: పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చోరీ జరగడం రెండవసారి వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రంలోని ఎంపీ ఎస్ బండపల్లి పాఠశాలలో చోరీ జరిగి 15 వేల విలువగల స్మార్ట్ టీవీ చోరీ జరిగింది. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల తలుపులకు ఉన్న తాళాలను పగలగొట్టి లోపలికి జరప బడ్డారు. పాఠశాలలో బిపిఎల్ స్మార్ట్ టీవీ చోరీకి గురైనట్లు పాఠశాల ఇంచార్జ్ చైతన్య స్రవంతి తెలిపారు. ఈ పాఠశాలలో చోరీ జరగడం ఇది రెండవసారి 19 జనవరి 2024 రోజున ప్రభుత్వం పాఠశాలలకు పంపిణీ చేసిన ల్యాప్ టాప్ సుమారుగా 15 వేల రూపాయలు ఉండవచ్చని ఇన్చార్జీ తెలిపారు. నెల తిరగకముందే ఈ పాఠశాలలో రెండవసారి చోరీ జరగడం ఆశ్చర్యంగా ఉందని తెలిపారు, పాఠశాలకు కూతబెట్టి దూరంలోనే పోలీస్ స్టేషన్ ఉంది కానీ ఎలాంటి భయం లేకుండా ఉంది. చోరీకి పాల్పడుతున్న వ్యక్తులు స్టేషన్ ఉంది కానీ ఎలాంటి భయంలేకుండా దొంగతనాలకు పాల్పడుతున్నారని ప్రజలు వాపోతు న్నారు. స్టేషన్ పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు భద్రత లేకుండా పోయిందని వాపోతు న్నారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న వాటిలో దొంగతనాలకు పాల్పడుతుంటే పోలీస్ స్టేషన్‌కు కిలోమీటర్ దూరంలో ఉన్న ఇళ్లలోదొంగతానాలకు ఈజీగా పాల్పడతారని ప్రజలు చర్చిం చుకుంటున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విధుల్లో కి చేరుకోగానే పాఠశాల తలుపులు తెరు చుకొని ఉన్నాయని ఆచార్యానికి గురయ్యారు వెంటనే లోపలికి వెళ్లి చూసేసరికి పాఠశాలలో స్మార్ట్ టీవీ కనబడటం లేదు దింతో పాఠశాలలో దొంగతనం జరిగిందని మండల విద్యాధారి శ్రీనివాసులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయంపై పాఠశాల ఇంచార్ట్ చైతన్య స్రవంతి స్థానికి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు అందించాలి

బిజినేపల్లి,మార్చి 16 ప్రభాతవార్త: మండల కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులుఅందించాలని పిఎసిఎస్ ఛైర్మన్ నాయినోళ్ళ బాలరాజ్‌గౌడ్ అన్నారు. పిఎసిఎస్ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ సూపర్ మార్కెట్‌ను శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఛైర్మన్ బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ మండల ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులను అందించాలనే ఉద్దేశ్యంతో పిఎసిఎస్ కార్యాలయ భవనంలో సూపర్‌మార్కెట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూపర్ మార్కెట్లో లభించే నాణ్యమైన నిత్యావసర సరుకులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈఓ రవిందర్, సిబ్బంది మల్లేష్, గుబ్బరవి, భాస్కర్, అనిల్‌గౌడ్, గంగనమోని రాములు, గంగనమోని మధు, రాజుగౌడ్ ఉన్నారు.

నిజాయితీగా సేవ చేయాలన్నదే నా లక్ష్యం

- రూ.216 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ
- పాలమూరును విద్యాహబ్‌గా మారుస్తాం
- 100 రోజులపాటు పాలన పూర్తిపై

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి16 ప్రభాతవార్త: నిజాయితీగా ప్రజ లకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. 100 రోజుల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తయిన సందర్భంగా శనివారం మహబూబ్‌నగర్ ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూనన్ను గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుక నేందుకు ప్రతిక్షణం కృషి చేస్తానని ఆయన చెప్పారు. ప్రజా సమస్య లు ఏవి ఉన్నా వాటిని నా దృష్టికి తీసుకొని వస్తే వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్లలోపు వచ్చే వారికి ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జీరో బిల్లు వస్తుందని, ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, గృహజ్యోతి పథకానికి మహబూబ్‌నగర్‌లో 10 వేల మంది, హన్వా డలో 7 వేల మంది, మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలో 14662 మందికి గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు వస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాలమూరు విశ్వవిద్యాలయానికి రూసా నిధుల కింద 100 కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగిందని గతంలో మన మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల మంది విద్యార్థులు ఇంజనీరింగ్, లా విద్య అభ్యసించేందుకుతరలిపోతున్నారని, కానీ ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డిని, విద్యాశాఖ కార్యదర్శిని మహబూబ్‌నగర్‌లో లా కళాశాల,ఇంజనీరింగ్ కళాశాల ఆవశ్యకత గురించి వివరించి, మహ బూబ్‌నగర్ జిల్లా విద్యార్థులకు అందుబాటులో ఇంజనీరింగ్ లా కళాశాలను పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయుటకు ఒప్పించడం జరిగిందని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాను కేవలం ఒక విద్యలోనే కాకుండా, స్కిల్ డెవలప్‌మెంట్‌లో కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వృత్తి, సాంకేతిక విద్య అభివృద్ధికి రెండు ఐటిఐ కళాశాలలకు 7.7 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు ఆయన చెప్పారు. అమృత్ పథకం కింద మహబూబ్ నగర్ జిల్లాలో 16 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని పూర్తి చేయుటకు కేంద్రప్రభుత్వ నిధులు 70శాతం, రాష్ట్ర ప్రభుత్వ నిధులు 30 శాతంతో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఉర్దూఘర్ ఐదు అంత స్థుల భవన నిర్మాణం చేసేందుకు 15 కోట్లు, షాదీఖాన 25 కోట్లు అలాగే మౌలాలి గుట్ట దగ్గర అన్ని మతాల వారికి సంబంధించిన స్మశాన వాటికల కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే చనిపోయిన వారి అంతిమ యాత్ర కోసం, చనిపోయిన వారి భౌతిక దేహాన్ని తరలించేందుకు ఎస్డీఎఫ్ నిధుల నుండి రెండువాహనాలు ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. స్మశాన వాటిక వరకు రోడ్ అలాగే బోర్‌వెల్, షెడ్ నిర్మాణం కూడా చేస్తామని ఆయన తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి వస్తే ఎందరినో గృహనిర్భందం చేసే వారని, కొందరు పత్రికా విలేఖరులను సైతం గృహ నిర్భంధం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కానీ, పార్టీలకు అతీతంగా మా ముఖ్యమంత్రి వచ్చినప్పుడు వారిని పరిచ యం చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశామని, ఇప్పుడు ఉన్నదిప్రజాస్వామ్య ప్రభుత్వం అని,ప్రజల సమస్యల్ని పరిష్కరించ డానికి కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. చట్ట విరుద్ధంగా ఎవరు ఏ పనులు చేసినా సహించమని, అందుకు మేము సిద్ధంగా లేమని,ప్రభుత్వ భూములలోప్రభుత్వ అభివృద్ధి పనులు మహబూబ్ నగర్ జిల్లాలో కావాలో వాటికోసం పని చేయడమే మాపని అని, అంతే కానీ,భూమి పంచాయతీ, ఉద్యోగాలు అంటూ రావద్దని ఆయ న చెప్పారు. పాలమూరు విశ్వవిద్యాలయం దగ్గర 33/11 సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. కుల సంఘాల భవనాలు నిర్మాణాలను స్వాగతి స్తానని,నిబంధనలకు విరుద్ధంగాఎవరు నిర్మాణం చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రతి రూపాయి ఉపయోగపడితే రూపాయి విలువ పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, సిజె బెనహర్, సాదతుల్లా తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి కృషి

- రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వార్డులలో సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్,మార్చి 16 ప్రభాతవార్త: పట్టణంలోని వార్డులలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. పట్టణంలో వార్డులలో ఉన్న సమస్య లను తెలుసుకొని వెంటనే వాటిని పరిష్కరించాలని కొల్లాపూర్ మున్సి పల్ కమిషనర్‌ను మంత్రి జూపల్లి ఆదేశించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్డీఓ కార్యాలయం ఆవరణ చుట్టు షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మా ణానికి స్థలాన్ని పరిశీలించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని మున్సి పాలిటీ పరిధిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే పలు వార్డులలో పైప్‌లైన్‌లు వేసిన కారణంగా అక్కడక్కడధ్వంసమైన రోడ్లనిర్మాణానికి వెంటనే ప్రతి పాద నలు రూపొందించి సత్వరమే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. టియుఎఫ్ఐడిసి, స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్స్ కింద కేటాయించినినిధులతో గుర్తించిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని, అలాగే మిగతా నిధులకు పనులు గుర్తించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం మధ్యలో ఆగిపోయిన కళ్యాణమండపాన్ని వెంటనే ప్రారంభించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్‌లు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

ఎన్నికల నిర్వహణపై దిశా నిర్దేశం
కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎలక్టరోల్ అధికారి వీడియో కాన్ఫరెన్స్

సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్సుకు హజరైన కలెక్టర్

వనపర్తి ప్రతినిధి,మార్చి16,ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వ హించేందుకు అధికారులు పకడ్బందీగా కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శని వారం సాయంత్రం ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడిన తర్వాత రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎలక్టరోల్ అధికారి వికాస్ రాజ్, డి.జి.పి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల నిర్వహణ పై దిశా నిర్దేశం చేయగా అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి గురుతర బాధ్యతను వివరించారు. ప్రతి నోడల్ అధికారి తమ బృందాలను సిద్ధం చేసుకోవాలని ఈరోజు నుండి ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ సర్వెలియన్స్ టీమ్‌లు తమ బాధ్యతలు పకడ్బందీగా నిర్వర్తించాలని ఆదేశించారు. సివిజిల్ యాప్ ద్వారా లేదా ఎన్నికల కమిషన్ నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో లైసెన్స్ పొందిన ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కొత్త వాటికి అనుమతులు ఉండవని, ఇప్పటికే ఉన్న వాటిని స్వాధీనం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో నోటిఫికేషన్ విడుదల కావడానికి నెలరోజుల సమయం ఉందని ఈలోపల అన్ని ఎన్నికల నియమాలు బాగా చదువుకుని నిబంధనలకు అనుగుణంగా నే తమ విధులు నిర్వహిం చాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన 24,48,72 గంటల్లో చేపట్టాల్సిన అన్ని చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని ఎక్కడైనా రాజకీయ ప్రకటనలు గోడరాతలు ఉంటేసున్నం వేసి చేరిపేయాలని పోస్టర్లు, ఫోటోలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బ్యాంకర్లు, ప్రింటింగ్ ప్రెస్ వారికి సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ యం.నగేశ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్ అద్భుతం

జడ్చర్ల,మార్చి 16 ప్రభాతవార్త : ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇలాంటి అద్భుతమైన గార్డెన్ ఉండటం విశేషమని, విద్యార్థులలో పరిశోధనాశక్తి పెరుగుతుందని పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ తెలిపారు. జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ పిజి కళాశాలలో ఉన్న తెలంగాణ బొటానికల్ గార్డెన్ 4వ ఆవిర్భావ దినోత్సవ సంబరాల్లో భాగంగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ ముఖ్య అతిథిగా బొటానికల్ గార్డెన్‌ను సందర్శించారు. విశిష్ట అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగం ప్రొ॥ మాధవి పాల్గొన్నారు. వీరిద్దరికి కళాశాల ప్రిన్సిపల్ డా. అప్పియ చిన్నమ్మ, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య, పర్యావరణ హితబొకెలతో సాదర స్వాగతం పలికారు. గార్డెన్‌లోని వివిధ విభాగాలను సదాశివయ్య అతిథులకు తిప్పి చూపించారు. అనంతరం గార్డెన్‌లో సైకాస్ మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం గార్డెన్‌ను అనుబంధంగా ఉన్న జీవ వైవిధ్య పరిశోధనా,విద

పాఠశాలలకు ఆలస్యంగా చేరుకుంటున్న ఉపాధ్యాయులు

మద్దకల్ మార్చి 16 ప్రభాతవార్త: జోగులమ్మ గద్వాల్ జిల్లా మద్దకల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఈ నెల 15వ తేది నుండి రాష్ట్ర ప్రభుత్వం ఒంటిపూట బడిలను ప్రారంభించింది. ఉదయం ఎనిమిది గంటలకు పాఠశాలకు చేరుకోవాల్సి ఉండగా ఉపాధ్యాయులు ఆలస్యంగా పాఠశాలలకు వస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండు పూటలా పాఠశాల పని దినాలు సమయానికి వస్తున్నారు. మారుమూల ప్రాంతాలైన పాఠశాలలకు ఉపాధ్యాయులు ఉదయం 9 గంటలకు చేరుకోవడంతో వీరిపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇష్టారాజ్యంగా వస్తున్నారు. సంబంధిత స్కూలు కాంప్లెక్స్ హెచ్ఎం పూర్తిస్థాయిలో పాఠశాలలపై తనిఖీలు చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరంఎంతైనా ఉంది. ఒక స్కూల్ కాంప్లెక్స్ జిహెచ్ ఎం మూడు మండలాలకు ఎంఈఓ అదనపు బాధ్యతలు చేపడు తున్నారు. దీని వల్ల ఈయన పాఠశాలలపై ఒక్కసారైనా పర్యవేక్షణ చేయలేదని ఆ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మారుమూల గ్రామాలైన పాఠశాలలో తనిఖీలు చేపట్టి అవసరం ఎంతైనా ఉంది. కొన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట విని కూడా పట్టించుకోవడం లేదని పలువురు బహిరంగ విమర్శిస్తున్నారు.

పది పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ

పదోతరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి జయరాములు

పెబ్బేరు మార్చి 16 ప్రభాతవార్త: పెబ్బేరు పట్టణ కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాట్లను శనివారం మండల విద్యాశాఖ అధికారి జయరాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి జరుగనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణంలో భాగంగా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పరీక్ష కేంద్రాలు బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో సీసీ కెమెరాలు, విద్యుత్, త్రాగునీరు మౌలిక వసతులను కల్పించమన్నారు. దీంతో మొత్తం 712 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల చుట్టూ ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఆత్మకూర్ మార్చి 16 ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలోని ఒకత్తేపల్లి గ్రామానికి చెందిన సరోజిని దత్ క్యాన్సర్‌తో బాదపడుతున్న విషయాన్ని తులుసుకున్న మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం రోజు బాధితురాలి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితురాలు కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య పరీక్షల కు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి అభయమిస్తూ ఎలాంటి ఆందోళనకు గురి కాకుడదని ఆరోగ్యానికి సంబం ధించి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా చేయూతనిస్తుందని హామీ ఇచ్చా రు. ఎమ్మెల్యే బాధితురాలు కుటుంబాన్ని సందర్శించడంతో కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంబడి టిపిసిసి అధికార ప్రతినిధి నాగరాజుగైడ్ రాష్ట్ర నాయకులు, పటేల్ చంద్రశేఖర్‌రెడ్డి, మఖ్తల్ నియోజకవర్గం కాంగ్రెస్‌అధ్యక్షులు, పరమేష్ తులసిరాజుయాదవ్, ఆత్మకూరు మండలపార్టీ అధ్యక్షులు, రహమతుల్లా, మున్సిపాలిటీ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు, తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు ఉన్నారు.

సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు పారదర్శకంగా అందించాలి

జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు కాట్రావత్ లక్ష్మి

మాట్లాడుతన్న జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు కాట్రావత్ లక్ష్మి

వనపర్తి ప్రతినిధి మార్చి 16 ప్రభాతవార్త : ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు పారదర్శకంగా అందించే విధంగా చూడాలని జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు కాట్రావత్ లక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కార్యాలయం జడ్పి సి.ఈ.ఓ చాంబర్‌లో 6వ స్థాయి సంఘ సమావేషం నిర్వహించగా పాన్‌గల్ జడ్పీటిసి కే.లక్ష్మి అధ్యతన వహించారు. 6స్థాయి సంఘ సమావేషంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి బి.సి సంక్షేమశాఖ, గిరిజన అభివృద్ధి, మైనారిటీ సంక్షమ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగాఅధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన వారందరికిఅదేవిధంగాచూడాలనిసూచించారు. జడ్పిసి. ఈ.ఒ యాదయ్య, కోఆప్షన్ సభ్యులు మునిరుద్ధిన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కనీస వసతులకై ఎమ్మెల్యేకు వినతి

కొత్తకోట, మార్చి 16, ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే మేజర్ గ్రామపంచాయతీగా పేరు గాంచిన కొత్తకోటలోని గ్రంథాలయంలో పుస్తకాల కొరత, కనీస సౌకర్యాలు, వసతులు లేకపోవడంతో స్థానిక కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ చేసిన సందర్భంగా లైబ్రరీలో పోటీ పరీక్షల కోసం పుస్తకాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే లైబ్రరీ లో కనీస వసతులు కూడా సరిగ్గా లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా లైబ్రరికి ఎలాంటి నిధులు మంజూరు కావడం లేదని లైబ్రరీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తే తప్పకుండా దీనిపై చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించే దిశగా చూస్తానని హామీ ఇచ్చారు.

అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన గుణశేఖర్

గద్వాల ప్రతినిధి మార్చి 16 ప్రభాతవార్త : జోగుళాంబ గద్వాల్ జిల్లా కు బదిలీపై వచ్చిన అదనపు ఎస్పీ కె.గుణశేఖర్ శనివారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలను స్వీకరించారు. గ్రూప్-1, 2010 బ్యాచ్ డిఎస్పిగా సెలెక్ట్ అయిన అయన వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహించారు. అదనపు ఎస్పీగా ప్రమోషన్ పోంది హైదరాబాద్ లోని సిఐడి సైబర్ క్రైమ్ విభాగంలో పని చేసి బదిలీలో బాగంగా జిల్లాకు రావడం జరిగింది.

దైవచింతన ద్వారా ఏదైనా సాధించవచ్చు

● మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూర్, మార్చి 16, ప్రభాతవార్త: సమాజవలో దైవచింతన ద్వారా ఏదైనా సాధించవచ్చని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని కత్తేపల్లి గ్రామంలో గల వీరభద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరభద్ర స్వామి దేవాలయానికి శ్రీశైలం మఠాధిపతి దీవెనలు అందుకున్నతర్వాత ప్రసంగించారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి దేవాలయం నుండి పుష్కర ఘాట్ వరకు ప్రత్యేక రోడ్డు నిర్మించాలని అంతేకాకుండా దేవాలయ ప్రాంగణంలో సనాతన ధర్మం విస్తరింపజేసేందుకు అదనపు గదిని నిర్మించేందుకు ఎమ్మెల్యే చొరవ చూపాలని పలువురు విజ్ఞప్తి చేయడంతో తక్షణమే ఎమ్మెల్యే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు మరియు సనాతన ధర్మం విస్తరణ కోసం అదనపు గదిని తక్షణమే మంజూరు చేసి నిర్మాణాలను ప్రారంభిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో పలువురు ఎమ్మెల్యేను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్ ఎన్నారై కాంగ్రెస్ నాయకులు పటేల్ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి నియోజకవర్గ నాయకులు తులసిరాజు యాదవ్ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ అధ్యక్షులు రహమతుల్లా స్థానిక కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్ దామోదర్ రెడ్డి రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కత్తేపల్లి గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో మఠాధిపతిని దర్శించుకున్న అనంతరం మాట్లాడుతన్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ ఎమ్మెల్యేకు క్రైస్తవ సోదరుల ఘన సన్మానం

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

ఆత్మకూర్ మార్చి 16 ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో మఖ్తల్ ఎమ్మెల్యే వాకిడి శ్రీహరిని శనివారం రోజు ఖానాపూర్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో గల ఖానాపూర్ గ్రామానికి మొదటిసారిగా విచ్చేసిన మఖ్తల్ ఎమ్మెల్యేను నూతనంగా నిర్మిస్తున్నటువంటి చర్చికి ఆహ్వానించడంతో ఎమ్మెల్యే సాధరంగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని క్రైస్తవ సోదరులు ఘనంగా సన్మానించారు. చర్చి నిర్మాణంలో భాగంగా పెండింగ్లో ఉన్నటువంటి పనులను ప్రహరీ గోడలు తక్షణమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని క్రైస్తవ సోదరులు కోరడంతో ఎమ్మెల్యే అనుకూలంగా స్పందిచారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పటేల్ చంద్రశేఖర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మఖ్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మండల నాయకులు పరమేష్, రహమతుల్లా, శ్రీనివాపులు, రవీందర్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలలో లోపించిన పారిశుద్ధ్యం

● మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం ● పట్టించుకోని స్పెషల్ అధికారులు

మురికి కాలువల్లో పేరుకు పోయిన చెత్త

మురుగు కాలువలో చెత్త తొలగిస్తున్న దృశ్యం

మహ్మదాబాద్, మార్చి 16 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బిసి కాలనీలో సబ్ స్టేషన్ వెనకాల దాదాపు 200 మీటర్ల వరకు మోరీలో చెత్తా చెదారం పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచి తద్వారా దోమల ఉధృతి పెరగడంతో చిన్నపిలలతో పాటు పెద్దలు కూడా రోగాల బారిన పడుతున్నారు. మాజీ సర్పంచ్‌కు, అధికారులకు ఎన్నోసార్లు చెప్పి విసిగి పోయి వారానికి ఒకరిగా వంతులు పెట్టుకొని కాలనీవాసులే పారిశుద్ధ్య కార్మికులై మోరీలు తీస్తున్నారు. అలాగే రాత్రి వేళల్లో ఏ ఒక్క స్తంభానికి కూడా ఇది ద్వీపాలు లేకపోవడం వల్ల కాలనీ మొత్తం చిమ్మచీకటిగా ఏర్పడుతుంది. కాలనీకి అతి దగ్గరలో చెరువు, స్మశాన వాటిక ఉండటం వలన రాత్రి వేళల్లో పెద్ద పెద్ద పాములు ఇళ్ల మధ్య నుండి తిరుగుతున్నాయి. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు తెలియజేసిన మోరీలు తీయడానికి ఈ రోజు పంపిస్తాను, రేపు పంపిస్తాను, వీధి ద్వీపాలకు బడ్జెట్ లేదు. అని కాలం వెళ్లదీస్తున్నారు. మహ్మదాబాద్ గ్రామానికి వచ్చిన స్పెషల్ అధికారి ఏ ఒక్క రోజు కూడా కాలనీలో పరిస్థితులు ఎలా ఉన్నాయని చూపిన పాపాన పోలేదు. అయితే స్పెషల్ ఆఫీసర్ ఈ రోజు ఉంటాడు ఎన్నికలు కాగానే అతిని ఉద్యోగం అతడు చూసుకుంటాడు. కానీ రేపు ఎన్నికల ముందు ఏ ఒక్క నాయకుడైన మాకు ఓటు వేయమని వస్తే కాలనీవాసులందరం కలిసి ఆ నాయకులకు ఏ విధంగా సమాధానం చెప్పాలో మాకు బాగా తెలుసని కాలనీవాసులు హెచ్చరించారు.

మోరీలు తీయించి వీధి దీపాలు వేయించండి..

మా కాలనీలో ఒక్క స్తంభానికి కూడా వీధీ దీపాలు లేవు. ఎక్కడి మోరీలు అక్కడ నిండిపోయాయి. ఇళ్ల మధ్యలో గుండా పాములు తిరుగుతున్నాయి. కాలనీలో చిన్న చిన్న పిల్లలు ఉన్నారు. మోరీలు తీయించి వీధి దీపాలు వేయించండి అని మాజీ సర్పంచ్ దగ్గరికి పదుల సార్లు తిరిగిన మేం వస్తాము చూస్తాము చేయిస్తాము అని చెబుతున్నారు తప్ప ఏ ఒక్క నాయకుడు వచ్చి చూస్తలేరు. మా కాలేజీలో ఇప్పటివరకు మీటర్ రోడ్డు కూడా దిక్కులేదు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో బిసి కాలనీ ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పాలో ఆ విధంగా బుద్ధి చెప్తాం.

-బొక్క ప్రభాకర్ (కాలనీ వాసుడు)

నేడు కొత్తగా ఓటరు నమోదుకు దరఖాస్తులు చేసుకోవాలి

● ఇటిక్యాల తహసీల్దార్ నరెందర్

ఇటిక్యాల, మార్చి16 ప్రభాతవార్త: రానున్న లోకసభ ఎన్నికల నేపథ్యంలో 18 ఏళ్లు నిండిన వారికి కొత్తగా ఓటుహక్కు కల్పించేందుకుగాను అలాంటివారికి ఓటరు నమోదు కోసం అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలో జనవరి 1, 2024 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు కొత్తగా ఓటరు నమోదు కోసం ఆదివారం గ్రామాలలో ఏర్పాటు చేసి ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాల వద్ద సూపర్‌వైజర్లు, బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని అర్హులైన యువతీ యువకులు ఓటరు నమోదుకోసం దరఖాస్తులు చేసుకోవాలని ఇటిక్యాల మండల తహసిల్దార్ నరెందర్, ఎర్రవల్లి మండల ఇంఛార్జి తహసిల్దార్ నందిని తెలిపారు. పోలింగ్ బూతుల వద్ద ఆదివారం ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు బిఎల్ఓలు అందుబాటులో ఉండి కొత్తగా ఓటరు నమోదు కోసం అలాగే మార్పులు చేర్పుల కోసం ప్రజల నుండి దరఖాస్తులను తీసుకోవాలని సాయంత్రంలోగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో సమాచారం అందించాలని తహసిల్దార్‌లు సూచించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉమ్మడి మండలంలో 3 రోజులుగా గ్రామాలలో బిఎల్ఓలు ఇంటింటికి తిరిగి సర్వే చేస్తూ 18 ఏళ్లు నిండిన వారిని గుర్తిస్తున్నట్లు తహిల్దార్ నరెందర్ తెలిపారు.

సొతర్లలో 18 ఏళ్లు నిండిన వారిని గుర్తిస్తున్న బిఎల్ఓలు

ఆర్టీసీ బస్సు-ట్రాలీ ఢీకొని వ్యక్తి మృతి

వెల్దండ, మార్చి 16 ప్రభాతవార్త: కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు-టాటా ఏసీ ట్రాలీ ఆటోలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై కొట్ర గేటు వద్దనున్న పెట్రోల్‌బంక్ సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణీకులను ఎక్కించుకొని హైదరాబాద్‌కు వెళ్తుండగా, కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామానికి చెందిన నూతనగంటి సంపత్ వృత్తిరీత్య జాతరలో ఆట వస్తువుల షాపులు నిర్వహిస్తుంటారు. అదే క్రమంలో భాగంగా వెల్దండ మండలం గుండాల గ్రామ అంబరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆట వస్తువుల దుకాణం నడుపుకొని తిరిగి స్వగ్రామానికి టాటాఏసీ ట్రాలీఆటోలో వెళ్తుం డగా ఆర్టీసీ బస్సు ఎదెరుదుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ గాయాల పాలయ్యారు. ట్రాలీ ఆటో డ్రైవర్ సంపత్ అక్కడికక్కడే మృతి చెందారు. ఆర్టీసీ బస్సు, ట్రాలీ ఆటోలు ఎదురెదురుగా ఢీకొనడంతో వాహనాలు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ రవి సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకొని ట్రాఫిక్‌ను క్లీయర్ చేసి జేసీబీ సహాయంతో ఆటోలో ఇరుక్కున్న మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికితరలించారు. మృతునికి భార్య వెంకటమ్మ ఉన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

పమాదానికి గురైన బస్సు - ఆటో

మృతి చెందిన సంపత్

పోషకాహారం తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యం

అమరచింత మార్చి 16 ప్రభాతవార్త: పోషకాహారం తీసుకోవడం వల్ల గర్భిణీ, బాలింతలు ఆరోగ్యకరంగా ఉంటారని ఐసిడిఎస్ ఆత్మకూరు ప్రాజెక్టు అధికారి, భారతి రెడ్డి అన్నారు. శనివారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూర్ గ్రామంలో మూడవ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆత్మకూరు ప్రాజెక్టు అధికారి, భారతి రెడ్డి, మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణి, బాలింతలు సురక్షితంగా ఉండాలని లక్ష్యంగా పోషక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే ఆయా గ్రామాలలో తల్లిదండ్రులు జీరో నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు చదువుతోపాటు ఆటపాటల ద్వారా విద్యనభ్యసిస్తారని ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లల తక్కువ బరువు ఉన్న విద్యార్థులకు గుడ్లు, పాలు, బాలామృతం అందజేస్తున్నామని ఆమె తెలిపారు. అలాగే ఆత్మకూర్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఈ నెల 9 నుండి 23 వరకు పోషణ పక్షం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల కూరగాయలతో తయారుచేసిన సంతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల ఐసిడిఎస్ సూపర్వైజర్, నర్మాదా, అంగన్వాడి టీచర్, మంజుల, ఆశ వర్కర్, బాలింతలు, గర్భిణి పాల్గొన్నారు.

60 వేల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

గోపాలపేట, మార్చి 16, ప్రభాతవార్త: విద్యుత్ షాక్కు గురైన బాధితుడికి శనివారం ఎమ్మెల్యే మేఘా రెడ్డి 60 వేల చెక్కును అందజేశారు. గోపాలపేట మండల కేంద్రానికి చెందిన శివశంకర్ విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. కదా వీధుల్లో విద్యుత్ షాక్కు గురై ప్రమాదానికి గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా మంజూరై 60 వేల చెక్కును శనివారం వనపర్తి జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మెజార్టీ బాధితుడికి 60 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శిలారెడ్డి, మాజీ వైస్ఎంపీపీ చంద్రశేఖర్ నాయకులు వెంకటయ్య బాలస్వామి భాస్కర్ శివన్న తదితరులు పాల్గొన్నారు.

బస్సు ప్రయాణ ప్రాంగణంలో అగ్ని ప్రమాదం

మక్తల్, మార్చి 16 ప్రభాతవార్త: పట్టణంలో బస్సు ప్రయాణ ప్రాంగణంలో సమీపంలో ఉన్న రహదారికి పై అంతస్తులో శనివారం తెల్లవారుజామున 2.30 గం.ల ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అభి మెన్స్‌వేర్ బట్టల దుకాణంలో మంటలు వ్యాపించి విలువైన వస్తువులు, బట్టలు కాలి బూడిదయ్యాయి. దాదాపు 20 లక్షల ఆస్తినష్టం జరిగిందని అంచనా. టోల్ ఫ్రీ ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయడం జరిగింది. కానీ ఫైర్ ఇంజన్ తొందరగా రాకపోవడం వల్ల నష్టానికి ఇంకా ఎక్కువ కారణమైందని స్థానికులు వాపోతున్నారు. రంజాన్ ఉపవాసాలసందర్భంగా కొందరు మైనార్టీ యువకులు కాలిపోతుందనే విషయాన్ని గ్రహించి ఫైర్ స్టేషన్‌కి వెళ్లే స్వయంగా సమాచారం అందించడంతో ఫైర్ స్టేషన్ అధికారులు అరగంట తర్వాత వచ్చి మంటలు పక్కకు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. మండల కేంద్రంలోని అంకెన్‌పల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డి వారం క్రితం రంజాన్ సందర్భంగా పది లక్షల పెట్టుబడి పెట్టి వస్త్రాలు కొనుగోలు చేశానని తెలపారు. రాత్రి దుకాణం వచ్చేటప్పుడు లైట్లు అన్ని ఆర్పేసి స్విచ్ ఆఫ్ చేశాననిఈ ప్రమాదంషార్ట్‌సర్క్యూట్‌ద్వారా జరిగిందని అంచనా వేస్తున్నారు.

18 నుండి 30 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు

ఇటిక్యాల, మార్చి 16 ప్రభాతవార్త: ఈనెల 18వ తేదీ సోమవారం నుండి 30వ తేదీ వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నట్లు ఎంఈఓ రాజు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గం.లకు ప్రారంభమై 12.30 గం.ల వరకు కొనసాగుతాయని విద్యార్థులు పరీక్షకు వచ్చే సమయంలో హాల్ టికెట్లను వెంట తీసుకురావాలని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కేంద్రాలలో అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎంఈఓ తెలిపారు. మండలంలో 19 ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు ఉండగా ఇందులో 13 ప్రభుత్వం ఉన్నత పాఠశాలలు ఉండగా అందులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 616 మంది ఉండగా ఆ పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మండలంలో 4 పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో 199 మంది విద్యార్థులు, కోదండపురం పరీక్ష కేంద్రంలో 145 మంది విద్యార్థులు, కొండేరు పరీక్ష కేంద్రంలో 150మంది, ఎర్రవల్లి పదవ బెటాలియన్‌పాఠశాల పరీక్ష కేంద్రంలో 122 మంది విద్యార్థులకు కేటాయించిన్లు ఎంఈఓ తెలిపారు. అదే విధంగా ఇటిక్యాల పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌గా వెంకటేష్, డిపార్టుమెంటల్ అధికారిగా వెంకటేశ్వర్లు, కోదండపురం పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌గా మనోహర్‌రెడ్డి, డిపార్టుమెంటల్ అధికారిగా భాస్కర్, కొండేరు పరీక్ష కేంద్రంలోచీఫ్ సూపరింటెండెంట్‌గా నరసింహారెడ్డి, డిపార్టుమెంటల్ అధికారిగా బషీద్ అహ్మద్, ఎర్రవల్లి పదవ బెటాలియన్ పరీక్ష కేంద్రంలోచీఫ్‌సూపరింటెండెంట్‌గాసోమశేఖర్‌రెడ్డి, డిపార్టుమెంటల్ అధికారిగా విజయలక్ష్మి బాధ్యతలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ రాజు తెలిపారు.

మాదిగ సమ్మేళనం విజయవంతం చేయండి

మాదిగ జేఏసి ప్రోగ్రాము ఇంచార్జి నారమాన్ ప్రవీణ్ కుమార్

మాదిగ సమ్మేళనం కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

కొత్తకోట మార్చి16 ప్రభాతవార్త: మాదిగ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ ప్రోగ్రామ్ ఇంచార్జి నారమాన్ కుమార్ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ కాంగ్రెస్ కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూదనరెడ్డి, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డిల చేతుల మీదుగా అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఈ నెల 23వ తారీఖున ధవళాన ఎదురుగా రెడ్డి మారకు ఖర్వనా ప్రాంగణములో మాదిగల సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతితులుగా మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి, కాంగ్రెస్‌పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. మాదిగలకు తెలంగాణలో 12 శాతము రిజర్వేషన్ల సధనకై ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మాదిగలకు న్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాదిగల కీలుబొమ్మను చేసి ఆడించడాని మండిపడ్డారు. మాదిగలకు ఉన్న కార్పొరేషన్‌ను తొలగించి దళిత బంధు పథకం ద్వారా మాదిగలకు కొట్ల

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

- నల్ల బ్యాడ్జీలతో బిఆర్ఎస్ నాయకుల నిరసన, ర్యాలీలు

భూత్పూర్,మార్చి 16,ప్రభాతవార్త: లిక్కర్ స్కాంలో మాజీ సీఎం కేసీఆర్ తనయ,ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు నల్లబాడ్జిలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు.ం మోడీ డౌన్..డౌన్..ఈడీ డౌన్ డౌన్..అంటూ నినాదాలు చేశారు.పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం భూత్పూర్ చౌరస్తాలో కొద్ది సేపు ధర్నా నిర్వహించారు.ధర్నాను ఉద్దేశించి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మనెమోని సత్యనారాయణ,సత్తూర్ నారాయణగౌడ్,టిమురళిధర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,శివకుమార్‌లు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమమని,లిక్కర్ స్కాం కేసు కోర్టులో విచారణలో ఉండగా కేంద్రం ప్రధాని మోడీ,ఈడీ కవిత ఇంట్లో సోదాలు నిర్వహించి అక్రమంగా అరెస్ట్ చేశారని,ఇది ఉద్దేశ పూర్వకంగా జరిగిన కుట్ర అని,కేంద్రం ప్రతిపక్షాలను అణిచివేసేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్,మైనార్టీ నాయకుడు మొహ్మద్ సాధిక్‌తో పాటు పార్టీ నాయకులు మేకల సత్యనారాయణ, సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డం రాములు,మొహ్మద్ ఆహ్మద్, యాసిన్,గడ్డం డీలర్ నర్సింహ్మ,గడ్డం ప్రేమ్‌కుమార్,బోరింగ్ నర్సింహులు,జాకీర్,సత్తూర్ రాకేష్‌గౌడ్,ఆగిరిసత్యం,సత్తూర్ తిరుపతయ్యగౌడ్, మండిఆటో వెంకటయ్య,గడ్డం భీమస్వామి,గడ్డం శ్రీనివాసులు,సత్తూర్

భూత్పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కొత్తకోటలో నిరసన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు,

కృష్ణయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వనపరి టౌన్ మార్చి 16 ప్రభాతవార్త: రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ పిలుపు మేరకు కవిత అక్రమ అరెస్ట్‌కు నిరసనగా రాజీవ్ చౌరస్తా నందు పట్టణ పార్టి అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి పరం జ్యోతి ఆధ్వర్యములో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరగింది.అనంతరం కేంద్ర ప్రభత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు.యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి . శ్రీధర్,సి.రమేష్ గౌడ్ నందిమల్ల, అశోక్,మాణిక్యం,బీచూపల్లి యాదవ్ మాట్లాడూతూ పార్లమెంట్ ఎన్నికలో బి.ఆర్.యస్‌పార్టినీ కె.సి.ఆర్‌ని బలహీన పరచాలని కుట్రలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్ని కవితని అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ ఉన్న బేఖాతర్ చేస్తూ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఒక మహిళ అని చూడకుండా తగదని వెంటనే కవితని విడుదల చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స పుట్టపాక మహేశ్ నాగన్న యాదవ్, బండారు కృష్ణ, కంచెరవి నాయకులు తిరుమల్, శరవంద, స్టార్ రహీమ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, అరుణ్‌యాదవ్, దేవార్ల.నరసింహ,సయ్యద్. జయాశ్, ఎం రెడ్డి,కో.ఆప్షన్ ఇమ్రాన్,ముద్దుసార్,కవిత,సాయిలీల,ప్రవీణ్,లోకాజీ, సిరీ వాటి. సురేష్,శంకర్,రామస్వామీ,తోట.శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట,మార్చి 16,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రాజకీయ లబ్దికోసం ఎమ్మెల్సీ కవిత పై అక్రమ కేసు నమోదు చేసి అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ కొత్తకోట మండల పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నల్ల బ్యాడ్జీలు ధరించి గంట పాటు నిరసన తెలిపారు.నిరసన కార్యక్రమాన్ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ఆదేశాల మేరకు..దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపుతో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,ఎంపిపి గుంత మౌనిక మల్లేష్,మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్,సీడిసి చైర్మెన్ బీసం చెన్నకేశవ రెడ్డి,సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లాల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి ప్రశాంత్,పట్టణ అధ్యక్షులు బాబు రెడ్డి,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,మున్సిపల్ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు..మాజీ మార్కెట్ డైరెక్టర్లు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు. .కురుమూర్తి దేవస్థానం మాజీ డైరెక్టర్లు, మండల మరియు పట్టణానికి చెందిన వివిధ హోదాలో గల బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టియుసి నాయకుల ముందస్తు అరెస్టు

ఐఎన్‌టియుసి నాయకులను ముందస్తు అరెస్టు చేసిన బిజినేపల్లి ఎస్సై

బిజినేపల్లి,మార్చి 16 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో మోడీ బిజెపి విజయ సంకల్ప సభను అడ్డుకుంటామని ఐఎన్‌టియుసి నాయకులు పిలుపు ఇవ్వడంతో బిజినపల్లి ఎస్సై నాగశేఖర్‌రెడ్డి శనివారం ముందస్తు హౌస్ అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి సుదర్శన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాగర్‌కర్నూల్‌లో అడుగుపెట్టే హక్కు లేదన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఏ ఒక్క సంక్షేమ అభివృద్ధి చేయని మోడీ నాగర్‌కర్నూల్ గడ్డపై అడుగుపెట్టడం మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు సంఘాల, కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధా నాలను అవలంబిస్తుందని చెప్పారు.అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల కాలంలో రైతు, కార్మికులకు, కర్షకులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ప్రభు త్వం ఎన్నికలలో భారత్ వెలిగిపోతుంది అచ్చేదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మ నిర్భర్‌భారత్, మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత హామీలు ఇచ్చినేమి ఒరగలేదని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా నెలకు పదివేల రూపాయల పెన్షన్ అందించాలని, గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని 2021ల రాష్ట్రప్రభుత్వం తెచ్చిన 5 కనీస వేతనాల జిఓల గెజిట్ ఇచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటితకార్మిక వర్గానికి సామాజిక భద్రత చట్టాన్ని తీసుకురావాలని, ప్రభుత్వరంగ సంస్థలలో ప్రైవేటీకరణ వెంటనే ఆపివేయాలని, డిమాండ్ చేశారు. హౌస్ అరెస్టు చేసి బిజినేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించిన వారిలో ఐఎన్‌టియుసి మండల మాజీ అధ్యక్షులు మ్యాతరి సత్యం, మ్యాతరి ప్రభాకర్, రాములు, బాలరాజ్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాలు

బిజినపల్లి,మార్చి 16 ప్రభాతవార్త: పాలెం శ్రీ అలివేలు మంగసమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం హరినామ స్మరణ సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణ మధ్య సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దంపతులతో సామూహికంగా వ్రతాలు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు వ్రతాలు చేశారని ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు తెలిపారు. ఫాల్గుణమాసం విష్ణుమూర్తి స్వామివారికి ప్రీతికరమని, ఈ మాసంలో పూజించిన, సేవించిన విశేష ఫలితం ఉంటుందని అన్నారు. భక్తులు సత్యనారాయణ స్వామి వ్రత కల్పం విన్న భక్తులకు, తీర్థ ప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కుతుందన్నారు. భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయని, స్వామివారికిముడుపులు చెల్లిస్తున్నారనిఅన్నారు.కార్యక్రమంలో అర్చకులు జయంత్, శుక్ల, చక్రపాణి, ఆలయ సిబ్బంది బాబయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పాలి క్లినిక్ సీజ్

మహాలక్ష్మి పాలి క్లినిక్ ను సీజ్ చేస్తున్న డిప్యూటీ డివిఎంహెచ్ఓ శ్రీనివాసులు

వనపర్తి టౌన్ మార్చి 16 ప్రభాత వార్త: వనపర్తి జిల్లాలోని మహాలక్ష్మి పాల్ క్లినిక్ తాత్కాలికంగా ఈ సీజ్ చేయడం జరిగింది.డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాసులు వారు మాట్లాడుతూ గతంలో ఈ యొక్క పాల్ క్లినిక్ పై పలు కంప్లైంట్ రావడం జరిగింది.మేము అక్కడికి వెళ్లి గవర్నమెంట్ నిబంధనలు తప్పనిసరిగా పాటించవలసిందింగా చెప్పడం జరిగింది కానీ యధావిధిగా మహాలక్ష్మి క్లినిక్‌పై ప్రిస్క్రిప్షన్ తయారుచేసి పేషంట్లకు మందులు రాసి ఇవ్వడం జరుగుతుంది. ఇండివిజువల్ డాక్టర్‌గా ఉన్నప్పుడు డాక్లర్ యొక్క పేరు ప్రిస్క్రిప్షన్ పాడ్ మీద డాక్టర్ పేరు ఉండే విధంగా చూడాలి. అది ఏమీ లేకుండా మహాలక్ష్మి పాల్ క్లినిక్ మీదనే మందులు రాస్తున్నారు.అని కంప్లైంట్ రావడంతో అక్కడికి వెళ్లి చూడగా అలానే చేయడంతో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని మహాలక్ష్మి పాలి క్లినిక్‌ను తాత్కలికంగా సీజ్ చేయడం జరిగింది.

విద్యార్థిని విద్యాభివృద్ధికి క్లాస్మెట్ క్లబ్ ఆర్థిక సహాయం

కల్వకుర్తిటౌన్, మార్చి 16 ప్రభాతవార్త: కల్వకుర్తి డివిజన్ పరిధిలో ఎంసీఎ చదువుతున్న పేద విద్యార్థిని సాయిలలిత విద్యాభివృద్ధికి క్లాస్మెట్ క్లబ్ ఆర్థిక సహాయం అందించారు. క్లాస్మెట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్ సౌజన్యంతో క్లాస్మెట్ క్లబ్ కల్వకుర్తి డివిజన్ ఆధ్వర్యంలో విజయ్ కుమార్ కుమార్తె సాయిలలిత ఎంసీఎ చదువుతున్నది. ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు తోడు కావడంతో విషయం తెలుసుకున్న క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సాయిలలిత తండ్రికి క్లబ్ తరుపున రూ.13వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా క్లాస్మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులకు క్లబ్ సహాయ సహకరాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఆర్థిక సహాయానికి సహకరించిన దాతలు హకీం విశ్వప్రసాద్ రూ.10వేలు, మాచిపెద్ది వజ్రలింగం రూ.3వేలు క్లబ్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ డివిజన్ అధ్యక్షులు బాదం రాఘవేందర్, జిల్లా కోశాధికారి యాట శోభన్‌బాబు, జిల్లా ప్రతినిధి శ్రీధర్,సభ్యులు మాచిపెద్దిఅశోక్, జూలూరి ప్రకాష్, గార్లపాటి శ్రీనివాసులు, గంధం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తి లయన్స్‌క్లబ్‌ను సందర్శించిన డిస్ట్రిక్ట్ 2వ గవర్నర్

లయన్స్ డిస్ట్రిక్ట్ 2వ గవర్నర్ సురేష్ జజ్జాని సన్మానిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, మార్చి16 ప్రభాతవార్త: కల్వకుర్తి లయన్స్‌క్లబ్‌ను శనివారం లయన్స్ డిస్ట్రిక్ట్ 2వ గవర్నర్ సురేష్ జజ్జాని సందర్శించారు. ఈ సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను పర్యవేక్షించి అభినందించారు. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్‌బాబును ప్రత్యేకంగా సన్మానించి మెమెంటో బహుకరించారు. ఆయనతో పాటు అధ్యక్షులు లయన్ కలిమిచెర్లరమేష్, కార్యదర్శి లయన్, చిగుళ్లపల్లి శ్రీధర్, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్‌లతో శాలువాలతో సన్మానించి మెమెంటో బహుకరించారు.మొదటిసారి కల్వకుర్తికి విచ్చేసిన సురేష్ జజ్జాని కల్వకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాన్స్ పూనమ్ జైన్ తదితరులు ఉన్నారు.

విజయ సంకల్ప సభకు తరలిన బీజేపీ శ్రేణులు

కల్వకుర్తి, మార్చి 16 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం ప్రధాని మోడీ విజయ సంకల్ప సభకు కల్వకుర్తి నియోకవర్గం నుంచి భారీ ఎత్తున బీజేపీశ్రేణులు తరలివెళ్లారు. బీజేపీ పార్టీ శ్రేణులతో పాటు మహిళలు, అభిమానులు,బీజేపీ అనుబంధ సంఘాల నాయకులు తరలివెళ్లారు. కల్వకుర్తి నుంచి జిల్లానాయకులు రాఘవేందర్‌గౌడ్,శేఖర్‌రెడ్డి, నర్సిరెడ్డి, కృష్ణ గౌడ్, సురేందర్‌గౌడ్ తదితరులు బహిరంగ సభ పోస్టర్‌తో ప్రత్యేక వాహనాల్లో మోడీ విజయ సభకు తరలివెళ్లారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన అడ్డాకుల మండల వైస్ ఎంపిపి రాధిక

అడ్డాకుల,మార్చి16 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల టిఆర్ఎస్ పార్టీ వైస్ ఎంపిపి రాచాల గ్రామం ఎంపిటిసి రాధిక జయప్రకాష్ దంపతులు శనివారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోటశ్రీహరి, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు. కె. నాగిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శరత్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పాశం తిరుపతయ్య, రాజశేఖర్‌రెడ్డి,విజయమోహన్‌రెడ్డి,దశరథరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపి ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర

■గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల ప్రతినిధి మార్చి16 ప్రభాతవార్త: పార్టమెంటు ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులచే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి బి.యం సంతోష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలవడిన సందర్భంగా ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,జిల్లాలో నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన ఎన్నికల విధులను పూర్తి అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలన్నారు.పోలింగ్‌బూత్‌ల వద్ద అవసరమైన ర్యాంపులను,ఇతర సదుపాయలను కల్పించేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మొదటి రాండమైజేషన్ తర్వాత పిఓ,ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఎప్పటి కప్పుడు రాష్ట్రస్థాయి నోడల్ అధికారులతో సంప్రధింపులు చేస్తూ ఎన్నికల సామాగ్రిలోఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎన్నికల మెటిరీయల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారికి ఆదేశించారు.బ్యాలేట్ పేపర్ల ముద్రణ,పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని సంబధింత అధికారికి ఆదేశించారు.ఈసమావేశంలో ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఈసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జిల్లా అధికారులు

న్యూరో మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ హేమంత్ న్యూరో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా దినదినాభివృద్ధి చెందుతుందని పెట్టుబడులు, పెట్టడానికి నాగర్‌కర్నూల్ ఎంచుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు హైదరాబాద్, మహబూబ్‌నగర్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు అలా కాకుండా మన జిల్లాలోనే ఎవరికి ఏ ఆరోగ్య సమస్య వచ్చిన అనుభవజ్ఞులైన డాక్టర్లు, అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉండటంతో నాణ్యమైన వైద్యం అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆసుపత్రి యాజమాన్యం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రియాంక, చంద్రపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, ఎండి.నిజాం, కాంగ్రెస్ నాయకులు నాగేష్, హరీశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

విజయ సంకల్ప సభకు తరలిన నాయకులు

పెద్దమందడి మార్చి 16 ప్రభాతవార్త : పెద్దమందడి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన బిజెపి శ్రేణులను అధిక సంఖ్యలో తరలించడం కోసం ప్రతి గ్రామానికి వాహనాలను ఏర్పాటు చేసి బిజెపి కార్యకర్తలు విజయ సంకల్ప సభకు తరలి వెళ్లారు.నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బహిరంగ సభకు మండల అధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో దాదాపుగా 500 మంది కార్యకర్తలు తరలి వెళ్లినట్లు తెలిపారు.మోడీ విజయ సంకల్ప సమ్మేళన విజయవంతం చేసినందుకు పెద్దమందడి మండల కార్యకర్తలకు ప్రజలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అక్రమ అరెస్ట్‌లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్రం

కల్వకుర్తి, మార్చి 16 ప్రభాతవార్త: అక్రమ అరెస్టులతో పేరుతో ప్రజాస్వామ్యాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఖూనీ చేస్తున్నాయని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం కల్వకుర్తి పట్టణంలోని మిషన్ భగీరథమాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం తమ చేతిలోకి రాగానే నిజాయితీగాఉన్న బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు చేసి అక్రమ కేసులు పెట్టిన తాము భయపడే ప్రసక్తే లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమపై అనవసరంగా బురదజల్లే ప్రయత్నాని న్ మానుకోవాలన్నారు. కవిత అరెస్ట్‌ను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి అరెస్ట్‌లు తమ పార్టీ నాయకులకు కొత్తేమి కాదని, ఉద్యమ సమయంలో ఎన్నో అరెస్ట్‌లు చేసిన భయపడలేదని గుర్తుచేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమ అరెస్ట్‌లు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, అనురాధ పత్యానాయక్, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, జనార్ధన్‌రెడ్డి, గంప వెంకటేష్,విజయ్‌గౌడ్, సూర్యప్రకాష్‌రావు, నాయకులు, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

శని గ్రహదోష నివారణకు ప్రత్యేక అభిషేక పూజలు

బిజినేపల్లి,మార్చి 16 ప్రభాతవార్త:నంది వడ్డెమాన్ గ్రామంలో శనివారం సార్థాసప్త వడ్డెమాన్ గ్రామంలో శనివారం సార్థాసప్త జేష్టమాత సమేతశనేశ్వరస్వామికి ప్రత్యేకంగా తల అభిషేకాలు, పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఫాల్గుణ మాసంలో శనేశ్వర స్వామికి,పరమ శివునికిపూజలు చేయడం పుణ్యఫలితం ఇస్తుం దని చెప్పారు. భక్తుల జన్మరిత్యా, శనిగ్రహ దోషాలు తొలగుటకు, శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామీని నువ్వు లనూనె, జిల్లెడుపూలు, జమ్మి ఆకులతో పూజించాలన్నారు. బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఈ రోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. గణపతి, నందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషే కాలు, అష్టోత్తర, అర్చనలు నిర్వహించారు. భక్తులు పరమశివుని పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గోపాలరావు, గ్రామ ఆలయ కమిటి సభ్యులు వీరేశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, సాయి, సిబ్బంది గోపాల్‌రెడ్డి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సృష్టికి మూలం స్త్రీ

- పీయూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్
- పీయూలో ఘనంగా మహిళా దినోత్సవం

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 16 ప్రభాతవార్త: సృష్టికి స్త్రీ మూలం అని, స్త్రీలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, ఆడదిఅంటే అబల కాదని సబల అని నిరూపిస్తున్నారని పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్లు లక్ష్మీకాంత్ రాథోడ్ అన్నారు. పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1, 2,4,8,9 ఆధ్వర్యంలో అకాడమిక్ బ్లాక్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ హాజరై మాట్లాడారు. స్త్రీలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, మహిళా అభివృద్ధే మానవాళి అభివృద్ధి అని, పియూలో మహిళలకు ఏ బాధ్యత అప్పగించిన, ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తారని అన్నారు.కీ నోట్ స్పీకర్ ప్రొఫెసర్ మాధవ (ఓయూ) మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తారని, స్త్రీలలో ఉన్న ప్రతిభను గుర్తించి అవకాశాలు ఇస్తే అద్భుతాలు సృష్టిస్తారని, ప్రతి పురుషుని విజయం వెనక స్త్రీ ఉంటుందన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ మహిళా స్టాఫ్‌ను సన్మానించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కె. ప్రవీణ, పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజ్‌కుమార్, ఐక్యూఎసి డైరెక్టర్ డా.కిశోర్, ఛైర్మన్ డా.చంద్రకిరణ్, వైస్ ఛైర్మన్ డా. కృష్ణయ్య, ప్రోగ్రాం అధికారులు డా. రవికుమార్, డా. అర్జున్‌కుమార్, డా.శివకుమార్‌సింగ్,గాలెన్న, జ్ఞానేశ్వర్, డా. వెంకట రాఘవేందర్, అధ్యాపకులు డా. భూమయ్య డా.జిమ్మి కార్టన్, డా

విజయవంతమైన జాతీయ లోక్ అదాలత్

లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా జడ్జి డి.రాజేష్‌బాబు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త: రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించామని, జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 15100 కేసులు పరిష్కారమైనట్లు జిల్లా ప్రధానన్యాయమూర్తి డి.రాజేష్‌బాబు తెలిపారు. కేసులను రాజు చేసుకోవడం వలన కక్షిదారులకు ఆర్థిక వనరులు, సమయభావం, కోర్టు చుట్టు తిరగడం లాంటి కార్యక్రమాన్ని తగ్గుతాయని, ఇరు పక్షాలు రాజీ చేసుకోవడం వల్ల దీర్ఘకాలికంగాఉన్న మనస్పర్థాలుతగ్గుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు సబిత, పి.మౌనిక, మమతారెడ్డి, ఎన్.శ్రీనిధి, న్యాయవాదులు కోర్టు సిబ్బంది, అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.

అవకాశవాదులను ప్రజలు నమ్మరు

బిజినేపల్లి,మార్చి16 ప్రభాతవార్త: బహుజనులు రాజ్యాధికారం సాధించాలంటే నాయకులు ఎన్నో త్యాగాలకు, ధైర్య సాహసాలకు, రాజ్యం చేసే కుట్రలను ఎదుర్కోడానికి సిద్ధపడాని బహుజన ముక్తిపార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జి గడ్డం విజయ్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ లాంటి కొందరు నాయకులు వ్యక్తిగత స్వార్థ రాజకీయాల కోసం బహుజన వాదం ముసుగులో వచ్చి బహుజన వాదాన్ని తాకట్టుపెట్టైనా సరే తాము పదవులు అనుభవించాలని చూస్తున్నారని విమర్శించారు. కాని ఇలాంటి అవకాశవాదులను ప్రజలు నమ్మరని, ప్రజాక్షేత్రంలో వీరికి తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని హెచ్చరించారు. బహుజనులకు రాజ్యాధికారం సాధించే దిశలో ఎన్ని ఒడిదుడుకలు ఎదురైనా బహుజన్ ముక్తిపార్టీ బహుజనుల తరపున నిలబడి బహుజన రాజ్యం సాధించే దిశలో రాజీలేని పోరాటం చేస్తుందని వివరించారు. బిఎంపి ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని గడ్డం విజయ్ భరోసానిచ్చారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుండి బిఎంపి పార్టీ అభ్యర్థిగా తాను బరిలో ఉంటున్నానని ప్రజలు ఆశీర్వదిస్తే పార్లమెంట్‌లో బహుజనుల గొంతుక వినిపిస్తానని తెలిపారు.

ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్‌కు సన్మానం

గద్వాల ప్రతినిధి మార్చి 16 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్,జిల్లెల చిన్నారెడ్డిని యూత్ కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాజీవ్ రెడ్డిశనివారం గద్వాలలో ఘనంగా సన్మానం చేశారు.రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి మొదటిసారిగా గద్వాలకు వచ్చారు.రాజీవ్ రెడ్డి స్వగృహానికి విచ్చేసిన సందర్భంగా సౌత్ ఇండియా కమ్యూనికేషన్ చైర్మన్ రాజీవ్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి మలిచేటీ ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మహేందర్, విద్యార్థి సంగం నాయకులు ప్రకాష్,మహబూబ్,గణేష్, చందు,నరసింహ, పరమేష్ పాల్గొన్నారు.గద్వాలలో గలరాజీవ్‌రెడ్డి స్వగృహానికి విచ్చేసిన నందున సౌత్ ఇండియా కమ్యూనికేషన్ చైర్మన్ రాజీవ్ రెడ్డి అన్న,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి, మలిచేటీ ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

ఘనస్వాగతం పలికారు.మోడీ ప్రగంసం ప్రారంభించగానే చప్పట్లతో ప్రసంగాన్ని స్వాగతించారు. ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరంమోడీకి పార్లమెంట్ అభ్యర్థులు భరత్‌ప్రసాద్ జ్ఞాపికను అందజేశారు.

2009 విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

కొల్లాపూర్,మార్చి 16 ప్రభాతవార్త : 2009 విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సాంస్కృతిక శాఖ, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ దండోర వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న, తెలంగాణ దళిత దండు వ్యవస్థాపక అధ్యక్షుడు బచ్చలకూర బాలరాజ్ మాదిగలు మంత్రి జూపల్లికి వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, విద్యాహక్కు చట్టం అమలుకై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తారని తెలిపారు.

మంత్రి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ కౌన్సిలర్లు

కొల్లాపూర్,మార్చి16 ప్రభాతవార్త: పట్టణంలోని మంత్రి జూపల్లి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గ ఎంపిటిసిలు, కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ముగ్గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. 12వ వార్డు కౌన్సిలర్ పబ్బ హైమావతి ఎల్లగౌడ్, 14వ వార్డు కౌన్సిలర్ చిట్టెమ్మ రవి, 18వ వార్డు కౌన్సిలర్ అలివేలమ్మ కర్నె వాసులు మంత్రి జూపల్లి, ఎమ్మెల్సీ మన్నె జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈనెల 28 తేదీన జరగబోయే ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కౌన్సిలర్‌లు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల ఎంపిటిసిలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్ధరాత్రి ద్విచక్ర వాహనం చోరీ

రాజాపూర్,మార్చి 16 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనం చోరీ చేశారు. ఎస్సై కె. రవి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కమ్మరి శివయ్య అనే వ్యక్తి రోజు మాదిరిగా తన ఇంటిముందు తన సొంత ద్విచక్ర వాహనం టిఎస్06 ఎఫ్‌జి 5888 నంబర్ గల వాహనం పార్కింగ్ చేశాడు. మరుసటి రోజు శనివారం ఉదయం దాదాపు ఆరు గంటల సమయంలో బయటికి వచ్చి చూడగా తన వాహనం కనిపించలేదని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె. రవి తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించెందుకు సహకరించాలి

ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,మార్చి 16,ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికలను వనపర్తి జిల్లాలో అత్యంత నిష్పక్షపాతంగా,పారదర్శకంగా,స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు,ప్రజాప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ కోరారు.శనివారం మధ్యాహ్నం కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ద్వారా పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఐ.డి.ఓ.సి లోని రూమ్ నెంబర్ 31 లో మీడియా సెంటర్‌ను రిబ్బన్‌కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు .అంతరం అక్కడే మీడియా సమావేశాన్ని నిర్వహించి ఎన్నికల సన్నద్ధత పై మీడియా ద్వారా వివరించారు.ఇటీవలి నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలను వనపర్తి జిల్లాలో ప్రతి ఒక్కరి సహకా రంతో విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని,అదేవిధమైన సహకారం పార్లమెంట్ ఎన్నికల్లో ఇవ్వాలని సూచించారు.ఏప్రిల్ 18న తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవు తుందని నామినేషన్లు ఏప్రిల్ 25వరకు స్వీకరించడం జరుగుతుంద న్నారు.నామినేషన్ల ఉపసంహరణ ఏప్రిల్ 29 న ఉంటుందని మే,13న సోమవారం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో 296 పోలింగ్ బూత్‌లు ఏర్పాటుచేయడం జరిగిందని,ఎన్నికలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులకు,పోలింగ్ సిబ్బం దికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వస తులు మంచినీరు,మర్గుదొడ్లు ర్యాంప్‌లు,చక్రాలకుర్చీలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరూ భయపడకుండా ధైర్యంగా తన ఓటును వినియోగించే విధంగా అన్ని చర్యలు పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు.కండబలం,ధనం,ప్రలోభాలు,వస్తు పంపిణీ,తప్పుడు వార్త ల ప్రచారం వంటి వాటిని సమర్తవంతంగా అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎన్నికల కోడ్ వనపర్తి జిల్లాలో ఇప్పటికే అమలులో ఉందని నేటి నుండి పార్ల మెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందుకు అందుకు సంబంధించిన మోడల్ కోడ్ అమల్లోకి వస్తుందన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి రాజకీయ ప్రతినిధులు,అధికారులు నడుచుకోవాలని, ఎవరైనా కోడ్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.సమీకృత జిల్లా కార్యాలయం సముదాయం లో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని,ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశాన్ని కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఫిర్యాదుల కొరకు 1950 టోల్ ఫ్రీ నెంబర్ తో పాటు సి విజిల్ యాప్,కే.వై.సి.యాప్,ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ప్రజల కొరకు ఏర్పాటు చేయగా ప్రజాప్రతినిధులు తమ ప్రచారానికి సంబంధించిన సువిదా యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఎప్పటికప్పుడు అనుమతులుఇవ్వడం జరుగుతుందన్నారు.ఎఫ్.ఎస్.టి,ఎస్.ఎస్.టి బృందాలను నియమించడం జరిగిందని ప్రతి అంశాన్ని డేగ కళ్ళతో చూస్తుందని తెలిపారు.వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు 272653 మంది ఓటర్లు ఉన్నారని,ఇందులో పురుషులు 135367 ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు 137232,ఇతరులు 4 ఉన్నట్లు తెలిపారు.ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యే ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.నామినేషన్ చివరి తేదీ వరకు ఈ అవకాశం ఉంటుందన్నారు.మే,13న జరిగే పార్లమెంట్ పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్,జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారాం,మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

మూల్యాంకనం జాగ్రత్తగా నిర్వహించాలి

- డీఐఈఓ శ్రీధర్ సుమన్
- మొదటి స్పెల్ మూల్యాంకనం ప్రారంభం

మాట్లాడుతున్న శ్రీధర్ సుమన్

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 16 ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపులో మూల్యాంకనం తగు జాగ్రత్తలతో నిర్వహించాలని క్యాంపు అధికారి, జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ అన్నారు. శనివారం మొదటి స్పెల్‌కు సంబంధించిన ఆరు సబ్జెక్టుల మూల్యాంకనం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిబ్బందికి ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు అధికారి మాట్లాడుతూ సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటించాలని ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు ఖచ్చితంగా సమయ పాలన పాటించాలని, సెల్‌ఫోన్లను చీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలని అన్నారు.ఉదయం 15 పేపర్లు,మధ్యాహ్నం 15 పేర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనధికార వ్యక్తులు క్యాంపులో తిరగరాదని,సిబ్బంది అందరుతప్పనిసరిగా ఐడెంటిటీ కార్డులు ధరించాలని సూచించారు. మూల్యాంకనంలో మార్కుల నమోదు, టోటలింగ్, బబ్లింగ్ తదితర అంశాల్లో చీఫ్ ఎగ్జామినర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఐదు జిల్లాల ప్రిన్సిపాళ్లు, జూనియర్ లెక్చరర్లు ఈ మూల్యాంకనంలో పాల్గొన్నారు. మొదటి స్పెల్‌లో భాగంగా సంస్కృతం, తెలుగు, హిందీ, ఇంగ్లీష్,మ్యాథ్స్, సివిక్స్ ఆరు సబ్జెక్టుల అధ్యాపకులు పాల్గొన్నారు.సబ్జెక్టుల వారిగామూల్యాంకన సిబ్బంది వివరాలను తెలియజేస్తూ, తెలుగులో 114, హిందీలో 20, ఇంగ్లీషులో 118, సివిక్స్‌లో 59, మ్యాథ్స్‌లో 105 మొత్తం 416 మంది మూల్యాంకనం సిబ్బంది రిపోర్టు చేశారు.ఆదివారం నుండి మరికొంతమంది స్క్రూటినైజర్లు, ఎగ్జామినర్లు జాయిన్ అవుతారని తెలిపారు. ఆయా జిల్లాల్లో మూల్యాంకన సిబ్బందిని తప్పక రిలీవ్ చేసేలా జిల్లా అధికారులు కళాశాలలకు తగు ఆదేశాలు జారీ చేయాలని,బోర్డుద్వారా నియామకం అయి, రిలీవ్ చేయని కళాశాలలకు నోటీసులుజారీ చేసి పెనాల్టీలు విధించడం జరుగు తుందని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యా పకులను సకాలంలోమూల్యాంకనం కేంద్రానికి పంపించాలనిసూచించారు. మూల్యాంకనం సమావేశంలో చీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్ రావు, ఏసిఓ (జనరల్)భగవంతచారి,ఎసిఓ (జనరల్2) ప్రసన్నరాణి, డీఈసీ ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వర్‌రావులు పలు కీలకమై సూచనలు చేశారు. కార్యక్రమంలో మూల్యాంకన సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హాజరైన అధికారులు, అధ్యాపకులు

హక్కులకై కదం తొక్కిన బీడీ కార్మికులు

చిన్నచింతకుంట,మార్చి 16 ప్రభాతవార్త : బీడీ కార్మికులు తమ హక్కుల సాధనకై కదం తొక్కారు. శనివారం ఐఎఫ్‌టియు అనుబంధ సంఘమైన తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన బీడీ కార్మికుల విస్తృత సమావేశానికి బీడీ కార్మికులు అధిక సంఖ్యలో సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జె.ఎన్. దేవదానం అధ్యక్షత వహించగా వేయి బీడీలకు 350 రూపాయలు కూలి పెంచాలని,పిఎఫ్‌లో తప్పులను యాజమాన్యంసరిచేయాలని అదే విధంగా గ్రాటివిటీ సక్రమంగా అమలు చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.ఈ సభలో సిపిఐ(ఎంఎల్), మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి, వనపర్తి జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు సామెల్, అరుణ్‌కుమార్, ఐఎఫ్‌టియు నాయకులు సి. రాజు, ప్రసాద్, వెంకటేష్‌గౌడ్ అరుణోదయ చంద్రన్న,ఆర్ఆర్ అడ్వకేట్ మన్యంలుప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ, నర్వ కార్మికులతో పాటు వనపర్తి జిల్లా కార్మికులు పాల్గొన్నారు. సభ నుంచి ర్యాలీగా బయలుదేరి బీడీ యజమాని మహ్మద్ సోయల్‌కు డిమాండ్ నోటీస్ ఇచ్చారు. డిమాండ్లపై 15 రోజుల్లోచర్చలకు పిలుస్తామని సోయల్‌సెట్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు.

తెలంగాణ మాదిగ జేఏసీ జడ్చర్ల అధ్యక్షుడిగా సంతోష్‌కుమార్

మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి16, ప్రభాతవార్తః తెలంగాణ మాదిగ జేఏసీ జడ్చర్ల అసెంబ్లీ అధ్యక్షుడిగా సంతోష్‌కుమార్‌ను నియమించారు. ఈమేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మహబూబ్‌నగర్ అధ్యక్షుడు బుర్ర సురేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నియామక పత్రం అందజేసినట్లు సంతోష్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి నియమించినందుకు తన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని మాదిగలకు అందాల్సిన ఫలాలలను పారదర్శకంగా అందేలా చూస్తానని పేర్కొన్నారు. తనను జడ్చర్ల అధ్యక్షుడిగా నియమించినందుకు తెలంగాణ మాదిగల జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాదన్న , ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈవో

మహబూబ్‌నగర్, మార్చి 16, ప్రభాతవార్తః పదో తరగతి పరీక్షలో సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఈమేరకు అధికారులు , సిబ్బంది పరీక్షా కేంద్రాల్లో హాల్ టికెట్ నెంబర్లు వేయడం సెంటర్ల ఏర్పాట్లు, వసతుల కల్పన విధుల్లో నిమగ్నమయ్యారు. మహబూబ్‌నగర్‌లోని పాఠశాలలో సీటింగ్ అలాట్‌మెంట్‌ను డీఈవో రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా చూడాలన్నారు. డీఈవో వెంట ఏఎంవో దుంకుడు శ్రీనివాస్ ఉన్నారు.

రాజీ మార్గమే రాజమార్గము

కేసులను పరిష్కరిస్తున్న దృశ్యం

నారాయణపేట ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్తః రాజీమార్గమే రాజమార్గమని, రాజీమార్గంతో ఎలాంటి కేసులైనా పరిష్కరించుకోవచ్చని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం ఛైర్మన్ డిఎల్ఎస్ఎ నారాయణపేట మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ కార్యదర్శ కం సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ ఉమర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, ఇతర న్యాయవాదులు కలిసి లోక్ అదాలత్‌కు వచ్చిన వివిధ రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు.ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజా సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. ప్రజలు తమకు అండగా నిలిచి సహకరించాలని కోరారు. శనివారం నాటి లోక్ అదాలత్‌లో జిల్లా కోర్టు పరిధిలో 51820 కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కంచారు. జిల్లాలో 12 పోలీస్ స్టేషన్ల (కోస్గి, నారాయణపేట) పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు.

శ్రీకురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు

చిన్నచింతకుంట,మార్చి 16 ప్రభాతవార్త : పల్లె ప్రజల ఆరాధ్యదైవం,తిరుమల వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తిస్వామి హుండీ లెక్కింపును శనివారం నిర్వహించారు. శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం కానుకల రూపేణా స్వామివారి హుండీలో వేసిన నగదును ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి సమక్షంలో లెక్కించగా రూ. 4.83.085 లక్షల ఆదాయం రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, దేవస్థాన మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, భక్తులు వెంకటేశ్వర్‌రెడ్డి, సేవా సమితి సభ్యులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు జిల్లా ఫారెస్టు అధికారి లీలారాణి, శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతర స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

భార్యపై కత్తితో భర్త దాడి

- ఊరేసుకొని భర్త బలవన్మరణం

మృతి చెందిన భారతి

మృతి చెందిన శివశంకర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త: కోడేరు మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. సీఐ మహేష్ తెలిపిన కథనం మేరకు... తుర్కదిన్నె గ్రామానికి చెందిన శివశంకర్ (34) గత కొన్ని సంవత్సరాలుగా జీవనోపాధి కొరకు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. శివశంకర్ నార్నపల్లెకు చెందిన నర్మద అనే అమ్మాయితో వివాహం జరిగింది. వీరిద్దరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరి మధ్య గొడవ ఏర్పడి మొదటి భార్యకుదూరంగా ఉండి రాజాపూర్ గ్రామానికి చెందిన మంగదొడ్డి భారతిని రెండో పెళ్లి చేసుకు న్నాడు. అయితే కొన్నాళ్లు క్రితం నుంచి బంగారు తేవాలంటూ భార్య భారతితో గొడవ పడుతుండేవాడు. అదే విధంగా శనివారం కూడా ఇంట్లో భార్య భారతికి, శివశంకర్‌కు బంగారు విషయంలో గొడవ చోటు చేసు కుంది. దీంతో కోపోద్రిక్తుడైన శివశంకర్ భార్య భారతిపై కత్తితో దాడి చేసి గొంతు కోసి చంపాడు. అనంతరం మనస్థాపానికి గురైన శివశంకర్ తుర్కదిన్నె గ్రామ సమీపంలోని ఓరేకుల షెడ్డులోఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆమెకుఒక భాబు, ప్రస్తుతం 6 నెలల గర్భిణీ అని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మహేష్ తెలిపారు.

గర్భిణీలు పోషక ఆహార పదార్థాలు తీసుకోవాలి

ఇటిక్యాల,మార్చి 16 ప్రభాతవార్త: గర్భిణీస్త్రీలు ఆకు కూరలు, కూరగాయలు పోషక విలువలు ఉండే పదార్థాలు తినడం ద్వారా వాటిలో ఉండే పోషకాల వల్ల గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉంటారని అంగన్‌వాడి మండల సూపర్‌వైజర్ సంధ్య గర్భిణీ స్త్రీలకు వివరించారు. శనివారం మండల పరిధిలోని పేక్‌పల్లి గ్రామంలోని 2వ అంగన్‌వాడి కేంద్రంలో పోషణపక్షం సందర్భంగా పోషణపక్షం కార్యక్రమాన్ని ఘనంగా అంగన్‌వాడి కేంద్రంలో మహిళలతో కలిసి నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా అన్నప్రాపన, అక్షరాభ్యాసం, వంటల పోటీలు ఈసీసీసీఇ డే గర్భినీ స్త్రీలకు సీమంతాల కార్యక్రమాలను కూడా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎం.జి యువరాజ్ విజేతలకు బహుమతులను అందించేందుకు దాతగా ముందుకు రాగా గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి మండల సూపర్‌వైజర్ సంధ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, పిల్లలు వారి తల్లిదండ్రులకు చిరుధాన్యాలు తీసుకుంటే వాటిలో ఉండే పోషకాలు గురించి ఆకుకూరలు, కూరగాయలు తినడం ద్వారా వాటిలో ఉండే పోషకాల విలువలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్‌లు మయూరి, జయమ్మ, ఆయా సురేఖ, గ్రామ ప్రజలు, గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఎంజి యువరాజ్ గర్భిణీలు, బాలింతలు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కెఎల్ఐ కాల్వను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం..

పానుగల్ మార్చి 16 ప్రభాతవార్త: మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం నుండి పారుతున్న సాగునీటి కాలువ (ఎంజె 28) ధ్వంసం చేసి నీటిని క్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ ఏఈ వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాఖాపూర్ తాండ సమీపంలోని అదే తండాకు చెందిన నిరంజన్ నాయక్ సహదేవ్ నాయక్, బలరాం నాయక్, బిక్షపతి నాయక్‌తో పాటు శాఖాపూర్ గ్రామానికి చెందిన నాగశేషులు కాల్వకు గండి కొట్టి పైపులు వేసి నీటిని అక్రమంగా తరలిస్తున్నందున వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

పేటలో రెండు గంటల విద్యుత్ అంతరాయం

నారాయణపేట ప్రతినిధి,మార్చి 16 ప్రభాతవార్త : పట్టణంలో ఆదివారం ఉదయం8 గం.ల న